ప్రజాశక్తి

శనివారం 22 నవంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

రూ.60 లక్షల సిగరెట్లు స్వాధీనం

బిల్లులు లేకపోవడంతో పట్టుకున్న పోలీసులు



సిగరెట్లను పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-రేపల్లె

రూ.60 లక్షలు విలువ చేసే సిగరెట్లను రవాణా చేస్తున్న కంటైనర్ వాహనాన్ని పట్టుకున్నామని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20న రాత్రి 9 గంటలకు రేపల్లె నుండి హైవే ఎంట్రన్స్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పదంగా వెళుతున్న కెఏ04ఏసి 9242 నంబరు గల కంటైనర్‌ను ఆపామన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం, జీఎస్టీ విభాగం, రెవెన్యూ అధికారులు సమక్షంలో తనిఖీ చేయగా అందులో సుమారు 60 లక్షల రూపాయలు నకిలీ సిగరెట్లు ఉన్నట్లు తెలిసింది. వాటికి సంబంధించి ఎలాంటి జీఎస్టీ గానీ, ఎలాంటి బిల్లులు గానీ చెల్లించనట్లుగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే ఉగ్ర

3లో

ఒంగోలు అభివృద్ధికి సహకరించండి

సిఎంను కోరిన ఎమ్మెల్యే దామచర్ల

8లో

మిర్చి కొనుగోళ్లలో కదలిక



- క్వింటా ధర రూ.10 వేల నుంచి రూ.15 వేలకు..
- తుపానుతో పంటంతా నీటిపాలు..
- మళ్లీ రైతులు మిర్చి వేయరనే ఆలోచనతో కొనుగోళ్లు పెంచిన వ్యాపారులు

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఎండు మిర్చి కొనుగోళ్లలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. గుంటూరు మార్కెట్ యార్డుతో పాటు శీతల గిడ్డంగుల వద్ద గతంతో పోల్చుకుంటే సూపర్ టెన్ నాటు రకంతో పాటు నెంబర్ ఫైవ్, 355 వంటి బాడిగ రకాలు, 5521 వంటి రకాల విక్రయాలు చురుగ్గా జరుగుతున్నాయి. మొన్నటి వరకు క్వింటా ధర రూ.10 వేలలోపే ఉంది. నాన్ ఏసి రకాల కాయలు ప్రస్తుతం రూ.15 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఎసి రకం కాయలైతే రకాన్ని, కాయ సైజు, రంగును బట్టి రూ.15 వేల నుంచి రూ.17 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల తుపాను ప్రభావంతో రైతులు వేసిన మిర్చి మొత్తం దెబ్బతింది. దీంతో మళ్లీ రైతులు మిర్చి వేయకపోతే వచ్చే సంవత్సరం తమ వ్యాపారానికి సరుకు ఉండదనే ఆలోచనతో వ్యాపారులు కాస్త ధర పెంచి.. మిర్చి కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

20 రోజుల క్రితం వరకు శీతల గిడ్డంగుల్లో ఎండుమిర్చి నిల్వచేసిన రైతులు గిట్టుబాటు ధరలు లేక నష్టాలు పాలవుతామని నిరాశతో ఉన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో క్వింటా రూ.10 వేల నుంచి రూ.11 వేల లోపే ఉంది. నాన్ ఎసి, ఏసీ రకాలు రూ.500 నుంచి రూ.వెయ్యి తేడాతో కొనుగోళ్లు చేస్తున్నారు. తక్కువ రకాలైతే రూ.7 వేల నుంచి రూ.8 వేల లోపే ధరలకు వ్యాపారులు కొన్నారు. ఆ సమయంలో కొంతమంది రైతులు మిరప నిల్వలు ఏసీల్లో ఎక్కువ ఉన్నాయని, ఇక రేట్లు పెరగవని అమ్మారు. గతేడాది వరకు మిరప పంట దిగుబడులు తగ్గటంతో పాటు ధరలు తగ్గించి అమ్మటంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. కర్ణాటకలోని రాయచూర్, బళ్ళారి, సింధనూరు, షాపూర్ తదితర ప్రాంతాలతో పాటు మన ఆంధ్రాలోని కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో సాగు చేసిన రైతులు పలు శీతల గిడ్డంగుల్లో పంట నిల్వ చేశారు. పొరుగు రాష్ట్రాల్లో వలస వ్యవసాయం చేసిన రైతులు సైతం అక్కడ ఏసీల్లో ఖాళీలు లేక, ఆశించిన ▶ 2లో

మత్స్య సంపదపై ప్రత్యేక దృష్టి

- మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- మంత్రి స్వామి



మత్స్యకారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా మత్స్య కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ప్రకాశం భవనంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రితోపాటు కలెక్టర్ పి.రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు జి.పేరయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాచగర్ల వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్య ఆదాయం ఆర్జనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆక్వా కల్చర్ లో ఒక్కో యూనిట్ రూ.1.5 చొప్పున విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇసన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనను పరిగణలోకి తీసుకుని వారి భూములను ప్రభుత్వం వెనక్కి ఇచ్చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోండి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు మత్స్యకారులకు పిలుపునిచ్చారు. ఆక్వా రంగంలో మరింత మంది అధ్యయనం చేసేలా కళాశాలలలో వినూత్న కోర్సులను ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ఉన్న విశాల తీరప్రాంతాన్ని ఆదాయంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు తమ ఆదాయం పెంచుకునేందుకు ఉత్తమ విధానాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ జిల్లాలోని తీర ప్రాంతం వెంట చేపట్టిన పర్యాటక, ఇతర అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో ధరలను కూడా మత్స్యకారుల సమక్షంలోనే ఖరారు చేశామని గుర్తు చేశారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రస్తావించారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. మత్స్యకారులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

నాయకత్వ బాధ్యతల నిర్వహణతోనే విజయాలు సొంతం

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాయకత్వం, నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తేనే జీవితంలో రాణించగలమని, విజయాలు సొంతమవుతాయని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు విశేషంగా సేవలు అందించడానికే ఐఏఎస్ అధికారిగా పని చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నానని కలెక్టర్ చెప్పారు. నా జీవితంలో ఇది చాలా ఉత్తమమైన ఘట్టమని, ప్రజలకు ఏ విధంగా సహాయం చేయాలి, వారికి ఏం చేస్తే మేలు జరుగుతుందో, భిన్నంగా ఆలోచించే తత్వంతో ముందుకు వెళున్నానని చెప్పారు. క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు మనం తీసుకునే నిర్ణయాల పైనే విజయం ఆధారపడి ఉంటుందనే విషయాలు తెలుసుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా ఎదగడానికి ముందు క్రమశిక్షణ, నాయకత్వం, సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం విజయానికి పునాదులు లాంటివన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, బృందంతో కలిసి పనిచేయడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసన్నారాణి, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లలో కదలిక

(మొదటిపేజీ తరువాయి)

ధరలు రాక.. పర్చూరు, ఇంకొల్లు, గుంటూరు తదితర ప్రాంతాల శీతల గిడ్డంగుల్లో సైతం నిల్వ చేశారు. గతేడాదికి తోడు 2023-24లో పంట నిల్వలు కూడా శీతల గిడ్డంగుల్లో ఉన్నాయి. దీంతో ధరలు రావని కొంతమంది ఇప్పటికే తెగ నమ్ముకున్నారు. అప్పుడు సరుకు అమ్మకుండా ఇప్పటివరకు వేచి చూసిన రైతులు కొంచెం నష్టాల నుంచి బయటపడే అవకాశం ఉంది. రైతులు మిరపకు తెగుళ్లు, నల్లి ప్రభావం ఉన్నప్పటికీ శనగ, మొక్కజొన్న పంటలు వేసినా.. గిట్టుబాటు కావని, పొగాకు అసలు క్రాప్ హాలిడే ప్రకటించారని అందు లోనూ నష్టపోయామన్న ఆలోచనతో మిరప ధర చూసి మళ్లీ కొంతమంది మిరప సాగు చేయటానికి సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా గత రెండు రోజులుగా ఆరిన పొలాలను దుక్కులు సిద్ధం చేసి మిరప నాట్లు వేయటం ప్రారంభించారు. గతంలో మాదిరి ఎకరాలకు ఎకరాలు మిరప సాగు చేయకు న్నప్పటికీ కొంతైనా మిరప సాగు చేద్దామన్న ఆలోచనతో రైతాంగం మళ్లీ మిరప సాగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

తుపాన్ ప్రభావంతో..

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు మిరప సాగు చేసిన తోటలు దెబ్బతిన్నాయి. దీనికి తోడు మిరప సాగు చేసి నష్టాల పాలై అప్పులపాలు కాలేమని రైతులు, కౌలు రైతులు మిరప సాగుకు దూరంగా ఉన్నారు. దీంతో ఈ ఏడాది మిరప సాగు వైపు రైతులు మొగ్గటం లేదన్న ఆలోచనతో వ్యాపార వర్గాలు ఇటీవల ధరల్లో కొంచెం కదలిక తెచ్చారు. దానికి తోడు తుపాను ప్రభావంతో వేసిన పంటలు దెబ్బతినడంతో వ్యాపారులు వచ్చే ఏడాది మిరప పంట ఎలా ఉంటుందో? అసలు రైతులు సాగు చేస్తారా.? చేయరా.? అన్న ఆలోచనతో మళ్లీ కొనుగోళ్లు చురుగ్గా ప్రారంభించారు. అదేవిధంగా మిరప ఎగుమతులు వివిధ రాష్ట్రాలకు తరలి వెళుతున్నాయి. ఇతర దేశాలకు ఎగుమతికి అవకాశాలు ఉన్నాయన్న ఊహాగానాలు వ్యాపార వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఎగుమతులు లేనప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న ధరలు తగ్గకుండా నిలకడగా ఉంటే మిరప సాగు అనుకున్న దానికన్నా విస్తీర్ణం కొంచెం పెరిగే అవకాశాలున్నాయి.

మత్స్య సంపదపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు జి.పేరయ్య, ఒంగోలు ఏఎంసి ఛైర్మన్ ఆర్. వెంకట్రావు, శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయరత్నం, పలువురు మత్స్యకారులు మాట్లాడారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఏడుగురు మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల విలువైన బ్యాంకు చెక్కును అతిథులు అందించారు. పదిమంది మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, ఐదుగురికి జిపిఎస్ సెట్లు, ఇద్దరికి పడవలు, ఇంజిన్లు, వలలను అందజేశారు.



విద్యార్థిని అభినందిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా యర్రగొండపాలెం శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన వివిధ పోటీల్లో ముద్ర హైస్కూల్ విద్యార్థులు గెలుపొందినట్లు స్కూల్ సెక్రటరీ నాగార్జున రెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులైన పి ఆంజనేయులు, మల్లునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. డ్రాయింగ్ పోటీలో ముద్ర హైస్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి దీప్తన్స్ ప్రథమ బహుమతి సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. విజేత విద్యార్థిని దీప్తన్స్‌ను స్కూల్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, కరస్పాండెంట్ సాయికుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ, డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ప్రదీప్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మరియబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దారవీడులో క్లీన్ అండ్ గ్రీన్



క్లీన్ అండ్ గ్రీన్‌లో అధికారులు, టిడిపి నేతలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పరిశుభ్రతలో మన ఊరు బాగుండాలి... మన ఇల్లు బాగుండాలి.. అందులో మనం ఉండాలి అనేక సంకల్పం అందరిలో కలగాలని ఎంపిడిఒ ఎస్ జాన్‌సుందరం సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్దారవీడులో శుక్రవారం చేపట్టారు. గ్రామంలోని పరిసరాలను ఎంపిడిఓ జాన్ సుందరం, డిప్యూటీ ఎంపిడిఓ వి శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మీర్జా జాఫర్‌లతో పాటు టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి తదితరులు శుభ్రపరిచారు. అనంతరం ఎంపిడిఓ జాన్ సుందరం మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జడ్డా రవి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ నక్కా శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు ఇండ్లా రామకృష్ణారెడ్డి, ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు దండా వెంకటరమణమ్మ-వెంకటేశ్వరరెడ్డి, చట్లమిట్ల సొసైటీ అధ్యక్షులు వెన్నా బోడిరెడ్డి, పెద్దారవీడు నీటి సంఘం అధ్యక్షులు గొట్టం రఘురామిరెడ్డి, పెద్దారవీడు సొసైటీ అధ్యక్షుడు చింతగుంట్ల రాజేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి వెన్నా వెంగళరెడ్డి, టిడిపి నాయకులు చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, దుగ్గంపూడి కొండారెడ్డి, దూదేకుల కాశింవలి, మాజీ మండల పరిష్ ఉపాధ్యక్షులు వల్లూరి సుబ్బారెడ్డి, దుగ్గెంపూడి మల్లారెడ్డి, కంచర్ల తిరుపాలు, గొట్టం రామకృష్ణారెడ్డి, టిడిపి గ్రామ మాజీ అధ్యక్షులు గొట్టం వెంకటరెడ్డి, పోతిరెడ్డి వీరారెడ్డి, శింగారెడ్డి అచ్చిరెడ్డి, టిసిహెచ్ వెంకటరెడ్డి, టి చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గోవిందరెడ్డి, ఆంజనేయులు, జనార్ధనరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామాంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



కాపునాడు మహిళా విభాగం నూతన కమిటీ

30న విజయవాడలో 'కాపునాడు' సభ

ప్రజాశక్తి-మార్కాపురం

కాపునాడు స్వర్ణోత్సవ సభ ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరగనుంది. ఈ మేరకు కాపునాడు జిల్లా కమిటీ మార్కాపురం పట్టణానికి శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా కాపునాడు మహిళా విభాగం మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో కమిటీ నియామకం జరిగింది. మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షురాలుగా బాసు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా మర్రి ఝాన్సీరాణి, ఉపాధ్యక్షులుగా పుట్టా లక్ష్మి, తాడి లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శులుగా మద్దెల లక్ష్మీదేవి, కాలంగి రేణుకాదేవి, ప్రచార కార్యదర్శులుగా రెడ్డిపల్లి సుబ్బులు, తుమ్మలపల్లి సునీత, కన్వీనర్లుగా బాదినేని స్వాతి, బోడ స్వప్న, కార్యవర్గ సభ్యులుగా మీనా భారతి, లావణ్య, స్వప్న, శైలజ, రమాదేవి, కృష్ణవేణి, వసుంధర, సుబ్బమ్మ, వెంకటరత్నమ్మ, ఉషారాణి, లక్ష్మీదేవి, శిరీష, సుబ్బులు, లక్ష్మీకుమారి, సుబ్బమ్మ, సుజాత, రమాదేవి, లక్ష్మి, తదితరులు ఎంపికయ్యారు.

ఈ నెల 30న విజయవాడలో జరిగే కాపునాడు స్వర్ణోత్సవ సభకు మార్కాపురం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మండలం చీర్లదీన్నె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి మరియు టిడిపి గ్రామ అధ్యక్షుడు అట్లా మల్లికార్జున్ రెడ్డి గురువారం సాయంత్రం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మల్లికార్జున్ రెడ్డి పార్థివదేహాన్ని శుక్రవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లికార్జున్ రెడ్డి మృతి టిడిపి



కార్యకర్త పాడెమోస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

తీరని లోటు అని పేర్కొన్నారు. మల్లికార్జున్ రెడ్డి కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అట్లా మల్లికార్జున్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మల్లికార్జున్ పాడె మోసి కార్యకర్తల పట్ల తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నాయకులు బాలు ఓబుల్ రెడ్డి, పోతుకొండ రెడ్డి, కనిగిరి పట్టణ యూత్ అధ్యక్షుడు అచ్చాల రవి, నారపరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినితో పిఇటి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పిసిపల్లి

ఒంగోలులోని నవోదయ స్కూల్‌లో జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పిసిపల్లి కేజీబీవీ బాలికలు పాల్గొని ప్రతిభ చూపి పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హై జంప్‌లో కుక్కపల్లి నాగ సుస్మిత ద్వితీయ స్థానం సాధించింది. 200 మీటర్ల పరుగు పందెంలో చెరుకూరి జస్సి మూడో స్థానం దక్కించుకుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను కెజీబీవీ పిఇటి రోజా రాణి, ప్రిన్సిపల్ సుజాత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు కె.లక్ష్మి,గ్రామస్తులు అభినందనలు తెలిపారు..



పొగనారు మడులను పరిశీలస్తున్న అధికారులు

పొగనారు మడులు పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు బోర్డు ఆవరణలో పొగ నారుమడుల పెంపకం, ఎరువుల యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాణిజ్య సరళిలో పొగ నారుమడులు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పొగాకు బోర్డు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. 60 - 75 రోజుల ఆరోగ్యకరమైన నారు పెన్సిల్ మందంలో 10-15 సెంటీమీటర్ల పొడవు కలిగిన నారును సాగు చేసుకోవాలన్నారు. పొగ నారుమడుల్లో యాజమాన్యం, పొగ నాట్లు, ఎరువుల యాజమాన్యం, అంతర సేద్యం, నీటి యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. పొగ నారుమడుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి శాస్త్రవేత్త డాక్టర్ పి. వెంకటేశ్వర రావు , ఫీల్డ్ ఆఫీసర్ జి.ఉపేంద్ర, ఐటీసీ, జీపీఐ కంపెనీ ప్రతినిధులు, టంగుటూరు బోర్డు పరిధిలోని జరుగుమల్లి, గొర్లమిట్ట, మట్టిపాడు, ఆలకురపాడు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

500 కేజీల ఆవు మాంసం స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

విశాఖపట్నం నుంచి బెంగళూరుకు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో అక్రమంగా తరలిస్తున్న 500 కేజీల ఆవు మాంసాన్ని శింగరాయకొండ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... విశాఖ పట్నం నుంచి ఎస్‌విడి వేదాన్స్ ట్రావెల్స్ బస్సు వెళ్తూంది. ఈ బస్సులో ఆవు మాంసం తరలిస్తున్నట్లుగా పోలీసుల సమాచారం అందింది. దీంతో పోలీసులు శింగరాయకొండ వద్ద జాతీయ రహదారిపై బస్సును నిలుపుదల చేసి ఎస్ఐ బి.మహేంద్ర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీ చేశారు. ధర్మాకోల్డ్ బాక్సుల్లో 500 కిలోల ఆవు మాంసాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బస్సు సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆవు మాసం

చేస్తున్నట్లు ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు.

పొగాకు రైతులతో డాక్టర్ లక్ష్మీ మాటామంతీ

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలం బుట్టువారిపల్లె గ్రామంలో మహిళా కూలీలు నిర్వహిస్తున్న పచ్చాకు అల్లకాన్ని టిడిపి దర్శి నియోజక ఇన్‌ఛార్జి గొట్టిపాటి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పొగాకు పంట దిగుబడి, పెట్టుబడులు, తెగుళ్ల గురించి అంశాలపై మహిళా రైతులతో మాట్లాడారు. పొగాకు పంట కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ లక్ష్మి వారికి హామీ ఇచ్చారు. పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా



పచ్చాకు అల్లికలో గొట్టిపాటి లక్ష్మి

పింఛన్లు వస్తున్నాయా లేదా అని లక్ష్మి తెలుసుకున్నారు. మహిళా కూలీల బాధల గురించి అడిగి తెలుసుకోవడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-శింగరాయకొండ

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 30 వరకూ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇంటింటి సర్వేను డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ వాణిశ్రీ శుక్రవారం పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉన్నా, చెవులు, ఎదపై నొప్పిలేని బుడిపేలు ఉన్నా, అరిచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి జగదీష్ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్, ఆరోగ్య విస్తరణ అధికారి మోహన్‌రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సుభాకర్, ఎంఎల్ పి.సునీత, విజయమ్మ, భారతి, ఆశా కార్యకర్త ఆరిఫా తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- చీమకుర్తి

బైకులు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చీమలమర్రి సమీపంలోని రెడ్డి నగర్ వద్ద ఒంగోలు కర్నూలు రోడ్డుపై శుక్రవార రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో చీమకుర్తి క్రిస్టియన్ పాలెం చెందిన ఏడుకొండలు (38) మృతిచెందాడు. బైకులు ఢీకొనడంతో ఏడు కొండలు రోడ్డు పై పడిపోయాడు. అదేసమయంలో అటుగా వస్తున్న లారీ ఏడుకొండలు పై నుంచి వెళ్లడంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. సిఐ దాసరి ప్రసాదు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి -కొండపి

కొండపి మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలన్నారు.

నేడు మెగా రుణమేళా

ప్రజాశక్తి-కొండపి

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద డిఆర్‌డిఎ, వెలుగు శాఖ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలకు శనివారం మెగా రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి- వెలిగండ్ల

మండల పరిధిలోని మొగళ్లూరు పల్లి ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ గంగాధర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. అందరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నేడు ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి- కొండపి

మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పశువైద్యశాల సహాయ సంచాలకులు కె.సుధీర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో గేదెలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన అన్ని సమస్యలకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాజీ సర్పంచి పెద్దిరెడ్డి మృతి

ప్రజాశక్తి-తాళ్లూరు

తాళ్లూరు మాజీ సర్పంచ్ ఇడ మకంటి పెద్దిరెడ్డి (90) శుక్రవారం వయోభారంతో మతి చెందారు. ఈయన 2013 నుంచి 2018 వరకు గ్రామ సర్పంచిగా పని చేశారు. పెద్దిరెడ్డి కుమారుడు లక్ష్మిరెడ్డి బెంగు ళూరులో పారిశ్రామికవేత్తగా విద్యావేత్తగా గుర్తింపు పొందారు.. పెద్దిరెడ్డి వృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు.



పెద్దిరెడ్డి (ఫైల్)



అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

చేనేత సహకార సంఘాల బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత సహకార సంఘాలకు ఆప్కో నుండి రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించాలని ఏపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబుకు వినతిపత్రం శుక్రవారం అందించారు. స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సమర్పించిన వినతి పత్రంలో భట్టిప్రోలు చేనేత సహకార సంఘానికి రూ.9 లక్షలు, అద్దేపల్లి చేనేత సహకార సంఘానికి రూ.10 లక్షలు ఆప్కో నుంచి రావాల్సి ఉందని తెలిపారు. సహకార సంఘాల్లో పనిచేసే చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ రూ.4లక్షలు రావాల్సి ఉందని, ఆప్కో గతేడాది నవంబర్లో ప్రొక్యూర్ చేసి ఇంతవరకు రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కావున ఆ బకాయిలు వెంటనే ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. శాసన సభ్యులు ఆనందబాబు మాట్లాడుతూ సంబంధిత అధికారులను పిలిచి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బట్టు నాగమల్లేశ్వరరావు, చేనేత నాయకులు తిరువీదుల రామ సుబ్బారావు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలిస్తున్న తహశీల్దారు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో జిడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని తహశీల్దార్ సుశీల సూచించారు. మండలంలో చావలి, బలిజేపల్లి, జంపని, చంపాడు, వేమూరు రైతు సేవ కేంద్రాల్లో రైతులకు షెడ్యూలింగ్ చేసే విధానాన్ని ఆమె ఎఓ ప్రేమ సాగర్‌తో కలిసి పరిశీలించారు. జిడిసిఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తారని, తేమ 17శాతంకు మించి ఉండకూడదని అన్నారు. గ్రేడ్ ఏ రకం 75 కేజీల బస్తా రూ.1777, గ్రేట్ బి రకం 75 కేజీల బస్తా రూ.1792 చొప్పున కొనుగోలు చేస్తామని అన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్ల జరుగుతాయని, పంట కోత ప్రయోగాలు పెరవలి గ్రామంలో ఎఇఒ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎఓ తెలిపారు. సరాసరి ఎకరాకు 30 బస్తాలు దిగుబడి వస్తుందని అన్నారు. మరిన్ని ప్రాంతాల్లో పంట కోత ప్రయోగాలు చేపడుతున్నట్లు చెప్పారు.



నిర్మాణంలో ఉన్న చందలూరు హైస్కూల్ భోజనశాల

వేగంగా నిర్మాణ పనులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల భోజనశాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.35 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మాణం చేపట్టారు. ఈపాటికే స్లాబు పూర్తి చేసి గోడలు నిర్మిస్తున్నారు. 15 రోజుల్లో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు నిర్మాణాన్ని చేపట్టిన విద్యాదాత, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్లవల్లి వీరనారాయణ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు



సమావేశంలో పాల్గొన్న సిపిఎం నాయకులు

కృష్ణా నది వరదలు, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) బీహార్లో అమలు చేయడం వల్ల అక్కడ వివాదాస్పదమైందని అన్నారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్న దీనిని దేశంలోని 12 రాష్ట్రాల్లో అమలు చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. 12 రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో లేకపోయినా మన రాష్ట్ర ఎన్నికల కమిషన్ అత్యుత్సాహంతో సర్‌ను అమలు చేయడానికి పూనుకుందని అన్నారు. దీనిని సిపిఎం వ్యతిరేకిస్తుందని అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా, అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా సర్ ప్రక్రియ చేపట్టడాన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. వరి కోతలు ప్రారంభమయ్యాయని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రతి రైతు దగ్గర ధాన్యం కొంటామని చెప్పారే కానీ మండలంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని అన్నారు. కృష్ణా నది వరదలు, మొంథ తుఫాన్ వల్ల లంక గ్రామాల్లోని రైతులు పూర్తిగా నష్టపోయారని, వరదలు వచ్చి రెండు నెలలు అవుతుందని, తుఫాను వచ్చి నెల రోజులు అవుతున్నపాటికి నేటికీ రైతులకు నష్టపరిహారం అందజేయలేదని అన్నారు. మరల పంటలు వేసేందుకు నష్టపోయిన రైతులందరికీ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, ముందుగా పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మనోజ్ కుమార్, మురుగుడు సత్యనారాయణ, గోళ్ళ నాగరాజు, ఐలవరం శాఖ కార్యదర్శి బసవయ్య పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - చీరాల



జెండా ఊపి విరాళాల సేకరణ ప్రారంభిస్తున్న దృశ్యం

కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభలు తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుండటం గర్వకారణమని, ఈ మహా సభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కోరారు. సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపల్ యూనియన్ కార్యకర్తలు శుక్రవారం విరాళాల సేకరించారు. జెండా ఊపి విరాళాల సేకరణను ఆయన ప్రారంభించారు. డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో విరాళాల సేకరించినట్లు తెలిపారు. దేశ విదేశాల నుండి వేలాది కార్మిక సంఘాల ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభ సందేశాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడం తోపాటు భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరగనున్న మహాసభలకు ప్రజలు, సంఘాలు, కార్మికులు అండగా నిలవాలని, విరాళాలు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఇమ్మానియేలు, నాయకులు దుడ్డు సామేల్, గారా క్రాంతి సాగర్, ఎండ్లూరి సింగయ్య, జి కోటేశ్వరమ్మ, ఎన్ మరియమ్మ, రాజేశ్వరి, స్వరూప, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

- మత్స్యకార్మిక సంఘం జిల్లా కన్వీనర్ యేసుబాబు
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - చీరాల



మీడియాతో మాట్లాడుతున్న ఏసుబాబు

ప్రభుత్వం మత్స్యకారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని ఏపి మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జి యేసుబాబు కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా అన్నిచోట్ల మత్స్యకారులు ఘనంగా నిర్వహించు కుంటున్నప్పటికీ ఓడరేవులో మాత్రం మత్స్యకారులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. వాడరేవులో మత్స్యకార యువకులు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు. తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పట్ల ప్రభుత్వ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ సముద్ర ముఖ ద్వారం వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులు సముద్ర వ్యూ కోసం కొండరాళ్ల వేసి మత్స్యకారుల బోట్ల రాకపోకలకు అడ్డుగా నిలవడం ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. దీనిపై నెల తరబడి పోరాడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని అన్నారు. పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకే అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత పదేళ్ల నుంచి మత్స్యకార సహకార సొసైటీలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని అన్నారు. గతంలో సొసైటీల ద్వారా సబ్సిడీపై తెప్పలు, వలలు, మోటార్ వాహనాలు, ఐస్ బాక్సులు వంటివి ఇచ్చేవారని, ఇవన్నీ నిలిచిపోయాయని పేర్కొన్నారు. పొదుపు గ్రూపుల ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలు ఆగిపోవడంతో ఉపశమనం లేకుండా పోయిందని అన్నారు. వాడరేవు ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే హార్బర్ నిర్మాణం చేపట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల బోర్డు తరహాలో మత్స్యకారులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రం మత్స్యకార యోజన కింద రూ.40 వేల కోట్లు కేటాయించినా సాంప్రదాయ మత్స్యకా రులకు అందడం లేదని ఆరోపించారు. డీజిల్ సబ్సిడీ తక్షణమే పునరుద్ధరించాలని, మృతదేహం దొరికితేనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని, సముద్రంలో మరణించిన మత్స్యకారుల కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే అమలు చేయాలని అన్నారు. సొసైటీ ద్వారా 75శాతం సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజిన్లు అందించాలని, తుఫాను కారణంగా 15 నుంచి 20 రోజులు వేట నిలిచిపోయే సమయంలో ప్రతి మత్స్యకార కుటుంబానికి తక్షణమే రూ.20 వేలు ఇవ్వాలని, వేటకు వెళ్లే వారికి ఖర్చుల భారం తగ్గించేందుకు, రూ.20 సబ్సిడీతో 3వేల లీటర్ల డీజిల్ అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం నాయకులు గంగిరిబాబు, కోడా రవి, ఎజ్జల బాబ్జి, ఏరిపిల్లి రమణ, వెంకటేశ్వర్లు, పి రమణ, జి అప్పలరాజు, మెరుగు జాబెస్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతులకు డబ్బు చెల్లించాలి

ప్రజాశక్తి - పర్చూరు

మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు డబ్బులు వెంటనే చెల్లించాలని, గ్రామంలోని పొగాకు రైతులు చెరుకూరు సచివాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, నాలుగు నెలలు క్రితం పొగాకు తీసుకుని ఖాతాల్లో డబ్బులు వేయకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో పొగాకు వేసి పెద్ద మొత్తంలో అప్పుల పాలై దిక్కుతో అతని స్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. మళ్లీ వ్యవసాయానికి పెట్టుబడి లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అప్పులు పుట్టే మార్గం లేదని, బ్యాంకులు రుణాలు ఇవ్వడ లేదని అన్నారు. బాకీల వాళ్లు, కూలీలు కూలీ డబ్బు ఇవ్వమని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. డబ్బులు రాకపోతే పొగాకు రైతులకు ఆత్మ చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తల మీటింగులకు రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన బాకీలు (పొగాకు డబ్బులు) ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. చివరి ఆకు వరకు కొంటామని చెప్పి నట్టేట ముంచారని అన్నారు. గ్రామంలో 150 మందికి మార్క్‌ఫెడ్ డబ్బులు చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం, మార్క్‌ఫెడ్ కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప డబ్బులు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ స్పందించక పోతే డబ్బులు వచ్చేదాకా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాదిక్, బాజీ, కారుమూడి వెంకట్రావు, ఎర్రకుల సాంబయ్య, కొమ్మన బోయిన పేరయ్య, ఇంకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను వ్యతిరేకించండి

ప్రజాశక్తి - బాపట్ల

కార్మిక వ్యతిరేక, యజమానుల అనుకూల కార్మిక కోడ్‌లను నేటి నుండి బహిరంగంగా ఏకపక్షంగా అమలు చేయడాన్ని కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ శుక్రవారం పేర్కొన్నారు. ఈనెల 21న నోటిపై చేసిన నాలుగు 'కార్మిక కోడ్‌లు' అని పిలిచే ఈ ఏకపక్ష అప్రజాస్వామిక నోటిఫికేషన్ ముక్త కంఠంతో తిరస్కరించాలని అన్నారు. 2020 సెప్టెంబర్‌లో మిగిలిన మూడు కార్మిక నియమావళి, పారిశ్రామిక సంబంధాల నియమావళి, సామాజిక భద్రతా నియమావళి, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత తక్షణ నిరసనలు జరిగాయని అన్నారు. నవంబర్ 26న కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక సంయుక్త కిసాన్ మోర్చా చారిత్రాత్మక ఛలో ఢిల్లీ తో పాటు సార్వత్రిక సమ్మె నిర్వహించిందని తెలిపారు. జులై 9న జరిగిన తాజా సార్వత్రిక సమ్మెకు దారితీసిన మరిన్ని ఉమ్మడి చర్యలు జరిగాయని, ఇందులో 25 కోట్లకుపైగా కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర పారిశ్రామిక సమాఖ్యల ఉమ్మడి వేదిక, ఈనెల 26న దేశవ్యాప్తంగా ప్రతి పని ప్రదేశంలో కార్మిక నియమావళి అమలుకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వంలోని ఉద్యమించాలని అన్నారు. శ్రమశక్తి నీతి ముసాయిదా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

30న ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 30న ఇంకొల్లు, చందలూరు, అద్దంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్లవల్లి వీరనారాయణ శుక్రవారం తెలిపారు. ఇంకొల్లు హైస్కూల్లో 204 మంది, చందలూరు హైస్కూల్లో 153 మంది, అద్దంకి హైస్కూల్లో 157 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. మోడల్ టెస్టుకు ఆయా పాఠశాలల విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వ్రాసిన పుస్తకాలు అందజేశామని తెలిపారు. గత నాలుగేళ్ల నుండి ఎన్ఎంఎంఎస్ మోడల్ టెస్ట్ తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు.

ఇద్దరు హోంగార్డులపై చర్యలు

విధుల నుండి తాత్కాలికంగా నిలిపివేత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

క్షమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు హోంగార్డులపై ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చర్యలు తీసుకున్నారు. వారిని విధుల నుండి తాత్కాలికంగా నిలిపివేస్తూ.. ఉత్తర్వులిచ్చారు. ప్రకాశం జిల్లాలో సాగే సాగర్ కవచ్ బందోబస్తు కార్యక్రమం నేపథ్యంలో ఒంగోలుకు విధి నిర్వహణ కోసం వచ్చిన పెద్దారవీడు పోలీస్‌స్టేషన్‌కు చెందిన హోమ్‌గార్డ్ షేక్ యాసిన్, దోర్నాల పి.ఎస్.కి చెందిన తంగిరాల ప్రశాంత్ కుమార్, వెలిగండ్ల పి.ఎస్.కి చెందిన చెరుకూరి బాలసుబ్రహ్మణ్యం ముగ్గురు ఈ నెల 19న రాత్రి ఒంగోలులోని అన్నపూర్ణ లాడ్జ్‌లో విశ్రాంతి కోసం గదిని తీసుకున్నారు. అనంతరం ముగ్గురూ కలిసి మద్యం తాగి, సిగిరెట్ కాల్చే సమయంలో ప్రశాంత్ కుమార్ మరియు బాల సుబ్రహ్మణ్యం ఇద్దరి మధ్య వాగ్వాదం ఏర్పడి, పరస్పరం తోసివేసుకోవడం, చేతులతో కొట్టుకునే సంఘటన చోటుచేసుకుంది. గొడవ సమయంలో, బాల సుబ్రహ్మణ్యం కిందపడటం వల్ల తలకు గాయమైంది. విషయం తెలుసుకున్న ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు వెంటనే అధికారులను విచారణకు ఆదేశించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను పాటించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేస్తూ.. ఈ ఘటనపై సమగ్ర రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమికంగా ముగ్గురు హోంగార్డులను జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు పిలిపించారు. ప్రశాంత్‌కుమార్ మరియు బాల సుబ్రహ్మణ్యంను విధుల నుండి తాత్కాలికంగా నిలిపివేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ కొనసాగుతుందన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది, హోమ్ గార్డులు సహా ప్రతీ ఒక్కరూ విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, ప్రవర్తనా నియమాలను కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించినా, వారిపై చర్యలు తీసుకోబడతాయని, హోమ్ గార్డులు కూడా పోలీస్ వ్యవస్థలో ఒక భాగమనే జిల్లా ఎస్పీ అన్నారు.

వెలుగు కార్యాలయ దస్త్రాలు తరలింపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లా గ్రామీణాభివద్ధిసంస్థ (డిఆర్డిఎ)- వెలుగు కార్యాలయం కు చెందిన దస్త్రాలు (ఫైళ్లు) తరలించే కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నాడు ఒకరిద్దరు కార్యాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఆఫీస్ లో ఉన్న ఫైళ్ళు కూలీల తో అట్ట పెట్టెల్లో కట్టించి ప్రగతి భవనం నుంచి మరోచోటికి తరలిస్తున్నారు. ఈ పాత దస్త్రాల తరలింపు చుట్టూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రగతి భవనం నుంచి పెద్దసంఖ్యలో పాత ఫైళ్ళను కూలీలతో అట్టపెట్టెల్లో కట్టించి మరొకచోటికి తరలిస్తుండగా ఈ ఘటనపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది వివరాల ప్రకారం, గత పది నుండి పదిహేను సంవత్సరాలుగా కార్యాలయంలో పేరుకుపోయిన ఫైళ్ళను టిటిటిడిపిసి భవన్ వద్ద ఉన్న రికార్డు రూమ్‌కు భద్రపరచేందుకు తరలిస్తున్నామనేది అధికారిక కథనం. అయితే ఈ తరలింపు అకస్మాత్తుగా జరగడం, బయట వ్యక్తులైన కూలీలను ఉపయోగించడం, రాత్రివేళ కాకపోయినా ఉదయం నిశ్శబ్దంగా తరలింపు జరగడం వంటి అంశాలు అనేక సందేహాలకు తావిస్తోంది. గత కాలంలో వెలుగు ప్రాజెక్టుల్లో ఉన్న లోపాలు, అక్రమాలు సంబంధిత ఫైళ్ళు తెరపైకి రాకుండా ముందస్తుగానే సేఫ్‌జోన్‌కు తరలిస్తున్నారా? అనే అనుమానాలు ఉద్యోగ వర్గాల్లో గుసగుసలుగా వినిపిస్తున్నాయి. దస్త్రాలు నిజంగా కేవలం రికార్డు రూమ్‌కు భద్రపరిచేందుకేనా? లేక మరేదైనా ఉద్దేశ్యం ఉందా? అన్నది పారదర్శకంగా ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



డిఆర్‌డిఎ కార్యాలయ ఫైళ్లు తరలించేందుకు సిద్ధమవుతున్న కూలీలు

ఘనంగా శ్రీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నగరంలోని 60 అడుగుల రోడ్డులో శ్రీ తల్లీపిల్లల హాస్పిటల్‌ను పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య శుక్రవారం ప్రారంభించారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కెఎస్ఎస్.శ్రీనాథ్‌బాబు, స్త్రీ, ప్రసూతి వైద్యనిపుణులు కె.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఈ హాస్పిటల్‌ను ఏర్పాటుచేశారు. డాక్టర్ శ్రీనాథ్ బాబు మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో చిన్నపిల్లలకు, స్త్రీలకు తక్కువ ఖర్చుకే మెరుగైన వైద్యసేవలందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ టి.వెంకటేశ్వర్లు, ఐఎంఎ స్టేట్ మాజీ ప్రెసిడెంట్ ఆర్.జయశేఖర్, వెంకట రమణ నర్సింగ్‌హోం డాక్టర్ కె.చంద్రశేఖర్, రిమ్స్ రిటైర్డ్ డైరెక్టర్ బి.అంజయ్య, ఐఎంఎ ప్రెసిడెంట్ బి.శివసీతారామయ్య, ఐఎంఎ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వీరయ్యచౌదరి, సెక్రటరీ జాలాది మణిబాబు, ట్రెజరర్ ఎంవి.రమణారెడ్డి పాల్గొన్నారు.


శ్రీ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ సీతారామయ్య

బెయిర్డ్ ఆవిష్కరణ సమాచార రంగానికి మైలురాయి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ మెకానిక్ అసోసియేషన్, ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీవీ రూపకర్త జాన్ లోగి బెయిర్డ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ జాన్ లోగి బెయిర్డ్ చేసిన ఆవిష్కరణ ప్రపంచ సమాచార రంగానికి మైలురాయిగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పొన్నం హరిబాబు, పి.వి.శేషయ్య, శేఖర్, బిపిఎల్ భాషా, ఎన్వి సుబ్బయ్య, జయరాజ్ పాల్గొన్నారు.

సిఎం స్థాయిలో అనుచిత వ్యాఖ్యలు తగవు

సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ తీవ్ర ఖండన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను సీఐటియు ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సిఎం స్థాయిలో అటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. శుక్రవారం సీఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం తీర్మానాలను సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్ వెల్లడించారు. కార్మికులపై పనిచేయకుండా జీతాలు ఎలా ఇస్తాం? అనే సీఎం వ్యాఖ్య కార్మికుల అవమానానికి దారితీసేదిగా ఉందని రమేష్ మండిపడ్డారు. కార్మికులు పనిచేయకపోతే ఉత్పత్తి 3.4 మిలియన్ టన్నుల నుంచి 7.3 మిలియన్ టన్నులకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటి వరకు 60 వేల కోట్ల రూపాయలకుపైగా పన్నులు, డివిడెండ్ లు చెల్లించిన సంస్థగా తీర్చిదిద్దిన కార్మికులపై వ్యాఖ్యలు చేయడం అన్యాయమన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి వెళ్లడానికి ప్రభుత్వాలే కారణమని సీఐటియు ధ్వజమెత్తింది. ముడి ఇనుము గనులు కేటాయించకపోవడం వల్ల ఉత్పత్తి వ్యయాలు పెరిగాయని, ప్రారంభం కాని మిట్టల్ ఫ్యాక్టరీకి గనులు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం పోటీ పడుతుంటే, వేలాది కుటుంబాలను పోషిస్తున్న విశాఖ ఉక్కు ప్లాంట్‌కి మాత్రం గనులు ఇవ్వకపోవడం పాలకుల వైఖరివల్ల నష్టం వాటిల్లినట్లు ధ్వజమెత్తారు.కార్పొరేట్ కంపెనీలకు మేలు చేయాలని విశాఖ ఉక్కును బలహీనపరచే ప్రయత్నాల్లో భాగంగానే సీఎం ఇటువంటి వ్యాఖ్యానాలు చేస్తున్నట్లు ఆరోపించారు. సీఎం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షాన కార్మికుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా గ్రామపంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్కూల్ స్వీపర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటమనుషులు, వెలుగు ప్రాజెక్టు కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం వల్ల వారు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు వర్కర్లను 50 ఏళ్లకే రిటైరయ్యేలా చేసిన జీఓను అమానుషమని పేర్కొంటూ దాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, డికెఎం రఫీ, టి రంగారావు, బి సుబ్బారావు, టి మహేష్, పి కల్పన, కొర్నెపాటి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శులు జి శ్రీనివాసులు, పిసి కేశవరావు, టి ఆవులయ్య, పి ఆంజనేయులు, సిహెచ్ చిరంజీవి, జి రమేష్, ఆర్ మాలకొండయ్య, ఉబ్బా ఆదిలక్ష్మి, యం పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్

డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌కు ఘన సత్కారం

అభినందించిన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణచైతన్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర జలశక్తి శాఖ నుంచి రెండవ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం అవార్డును పొందిన ప్రకాశం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ చైతన్య ఘనంగా సత్కరించారు. 2022-23 సంవత్సరంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం పెద్దచెర్లోపల్లి మండలం మురుగమ్మివాటర్ షెడ్ పథకంలో భాగంగా 51 పనులను 97 లక్షలతో నీటి సంరక్షణ పనులను చేపట్టారు. ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. పనుల పురోగతిపై డాక్యుమెంటేషన్ చేసి గత ఏడాది అక్టోబర్‌లో కేంద్రానికి దరఖాస్తు చేశారు. దీంతో కేంద్ర బృందం ప్రకాశం జిల్లాలో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను గమనించి ఆరో జాతీయ ఉత్తమ నీటి పురస్కారానికి ఎంపిక చేశారు. ఈనెల 18న న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జల శాఖ మంత్రి ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబుకు అవార్డును అందజేసి అభినందించారు. జాతీయ పురస్కారం రావటానికి కృషి చేయటం పట్ల పంచాయతీరాజ్ శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కమిషనర్ కృష్ణ చైతన్య డ్వామా పీడీ జోసఫ్ కుమార్‌ను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడి చంద్రశేఖర్ రెడ్డి, పిఒలు షేక్ నజీర్, రాజేష్, జెఈ మల్లికార్జున్ పాల్గొన్నారు.


పీడీ జోసఫ్‌కుమార్‌ను అభినందిస్తున్న కృష్ణచైతన్య

సమాన హక్కులతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సమాజంలో సగభాగమైన మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించకుండా దేశాభివృద్ధి అసాధ్యమని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక ఐద్వా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ ఆమె మాట్లాడారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. శ్రీదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా పాలకులు మహిళా సాధికారతను పూర్తిగా అమలు చేయలేకపోయారని విమర్శించారు. విద్య, ఉపాధి, పరిపాలన వంటి రంగాల్లో మహిళలపై పెరుగుతున్న అడ్డంకులు దేశ ప్రగతిని అడ్డుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యాల కోసం స్వాతంత్ర్యానికి ముందే ఎన్నో ఉద్యమాలు జరిగాయని, వాటి వల్లే మహిళలు కొంతవరకు హక్కులు పొందగలిగారని గుర్తుచేశారు. పురుషాధిపత్యం, మతఛాందస భావజాలం, వెనుకబడిన సాంప్రదాయాలు ఇప్పటికీ మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. శాస్త్ర-సాంకేతిక రంగం అంతరిక్ష స్థాయికి చేరినా మహిళలపై సనాతన బంధనాలు కొనసాగుతుండటం దారుణమని ఆగ్రహించారు. రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కులను బలహీనపర్చే విధంగా గత 11 సంవత్సరాలుగా బీజేపీ పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఎనిమిది గంటల పనిదినాన్ని 13 గంటలకు పెంచుతూ మహిళలను రాత్రిపూట కూడా పని చేయించేలా చట్టాలు తెచ్చే ప్రభుత్వ ధోరణి దుర్మార్గమని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, దాడులు పెరిగినా, బాధితులను రక్షించే చర్యలు తీసుకోకుండా దోషులకు మద్దతు ఇస్తున్న పాలకులను ఆమె నిలదీశారు. మహిళా హక్కుల పరిరక్షణ, సమానత్వ సాధన కోసం చైతన్య వంతమైన ఉద్యమాలు తప్పనిసరిగా సాగాలనీ, ప్రజాతంత్ర శక్తులు కలసి పోరాడితేనే మహిళా సాధికారత సాధ్యమని ఆమె స్పష్టం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ 1982లో ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యాలతో పుట్టిన ఐద్వా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి మహిళా సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ మార్గంగా మార్చి విచ్చలవిడిగా అమ్మకాలకి అవకాశమిచ్చి కుటుంబ హింస, ప్రమాదాలు, దారుణాలు పెరగడానికి కారణమవుతోందన్నారు. ప్రతి ప్రమాదం తర్వాత ప్రభుత్వాలు చేసే హడావుడి చర్యలు సరిపోవని, నివారణకు కఠినమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.ఆదిలక్ష్మి, కె.లక్ష్మీ ప్రసన్న, ఎస్కే నాగూర్ బి, కె రాజేశ్వరి, బి రాజ్యలక్ష్మి, బి పద్మ, కె ధనలక్ష్మి, పి రత్నం, ఖాదరున్నీసా, యస్ కె మస్తాన్ బి, పి ప్రేమలత, కె రత్తమ్మ, యస్‌డి అమీరున్నీసా, శాంతకుమారి, ప్రమీల, యస్ డి రమీజ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీదేవి



చెక్కు అందజేస్తున్న డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్

ఘనంగా మత్స్యకార దినోత్సవం

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రపంచ మత్స్యకార దినోత్సవం స్థానిక సైక్లోన్ భవనంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీఆర్‌ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తుల సంరక్షణ, మత్స్యకారుల సేవలు గుర్తింపు, మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల, మహిళా సాధికారతకు దోహదం చేసే కార్యక్రమాలు ప్రోత్సహించడమే ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘాల బలోపేతానికి పిఎంఎంఎస్‌వై పథకం కింద రూ.20.32 లక్షల చెక్కును విడుదల చేశారు. క్రాబ్ హేచరీ నిర్మాణానికి అనుమతి పత్రం, 15 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. సాంప్రదాయ వేట విధానమైన ఈసురు వల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. టిడిపి నేత అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాపారావు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, ఎంపిపి మోపిదేవి హరనాథ్ బాబు, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఎస్‌ఎఆర్‌డిఎస్ ఎన్‌జిఒ సుజని, కన్నా భూశంకర్, శ్రీనివాస్ నాయక్, గాలి దేవుడు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బ్యాగుల నిషేధాన్ని అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు

ప్రజాశక్తి - బాపట్ల

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని అతిక్రమిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి చెప్పారు. పట్టణంలో విస్తృత స్థాయిలో ప్లాస్టిక్ నిర్మూలనకు మునిసిపల్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేసినట్లు చెప్పారు. సూర్యలంక రోడ్డు, జిబిసి రోడ్డు, రథం బజార్ ప్రాంతాల్లోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిర్మూలన అమలులో ఉన్న నేపథ్యంలో నిషేధాన్ని ఉల్లంఘించి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు అమ్మినా, నిల్వ చేసిన దుకాణాల నుండి సుమారు 10 కిలోల నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా బాపట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజలు, వ్యాపార వేత్తలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. తనిఖీలు నిర్వహించిన వారిలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నజీర్, కరుణ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎఒ మహేష్‌బాబు

డ్రోన్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

వరి పొలాల్లో డ్రోన్ ఉపయోగించడం ద్వారా సమయం, పెట్టుబడి ఆదా అవుతుందని ఎఒ ఎ మహేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అరవపల్లి, చాట్రగడ్డ గ్రామాల్లో వరి పంటలో పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయడంపై అవగాహన కల్పించారు. అనంతరం అరవపల్లిలో డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారిపైన ప్రదర్శన నిర్వహించారు. నూతన టెక్నాలజీ ద్వారా రైతులకు సమయం, పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. నానో యూరియా, నానో డిఎపి వలన రైతులకు సాగు ఖర్చు తగ్గి అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ లక్ష్మణ్ సాయి, బిందు, ఎఇఒ సుమంత్ పాల్గొన్నారు.

ప్రజల వినతులు సహేతుకంగా పరిష్కరించాలి



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు మార్కెట్ యార్డ్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) శుక్రవారం నిర్వహించారు. శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి తీసుకున్న అర్జీలు త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, జడ్‌పిటిసి తిరువీధుల ఉదయ్ భాస్కరి, తహశీల్దారు మేకా శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, పిఏపిఆర్డి విజయబాబు, తనుగుంట్ల సాయిబాబా, బాగా శేషు బాబు, నూతక్కి దినకర్ బాబు, పర్చూరు రమేష్, మోటారు పుణ్య శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపట్ల : ప్రజల నుండి వచ్చే ప్రతి సమస్య తక్షణం పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని విజనరీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో ఆయన మాట్లాడారు. పారదర్శకంగా జవాబు దారితనంతో పరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బాపట్ల, కర్లపాలెం, పిట్లలవానిపాలెంకు చెందిన ప్రజలు పలు సమస్యలపై నరేంద్ర వర్మకు వినతి పత్రాలు అందజేశారు.



అర్జీలు పరిశీలిస్తున్న నరేంద్ర వర్మ

రాష్ట్ర చేనేత సదస్సు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - చీరాల

భారత దేశపు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకైన చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే ఈనెల 30న పేరాల గోలి సదాశివరావు కల్యాణ మండపంలో రాష్ట్ర చేనేత సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ అధ్యక్షులు దామర్ల శ్రీకృష్ణ తెలిపారు. ఈ సదస్సు ఏర్పాటుపై ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒకప్పుడు చేనేత వస్త్రాలపై ఆధారపడిన సమాజంలోకి అధిక ఉత్పత్తి చౌక ధరలతో బట్టల మిల్లులు ప్రవేశించి వస్త్ర వ్యాపారాన్ని ఆక్రమించాయని అన్నారు. ఈ నెల 30న జరగబోయే చేనేత సదస్సుకు చేనేతలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సదస్సులో మాజీ డిజిపి జె పూర్ణ చంద్రరావు, హైకోర్టు న్యాయవాది వైకె, డాక్టర్ మాచర్ల మోహనరావు, మాజీ కలెక్టర్ టి చిరంజీవులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఆహ్వాన కమిటీ నాయకులు ఇమంది వెమేశ్వరి, గోశాల ఆశీర్వాదం, చుండూరి వాసు, దుడ్డు భాస్కరరావు, మేడా వెంకటరావు, ధరణికోట లక్ష్మీనారాయణ, గొర్రెపాటి రవి కుమార్, వెంకటేశ్వరమ్మ, ముట్టి శేషులు, కాటి మార్క్, దానియేలు, కలామ్, పుల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



చేనేత సదస్సు కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

కుందేరు ప్రాంతవాసులకు నోటీసులు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం వెళ్లే రహదారిలో కుందేరు కాలువ వంతెన వెంట నివాసం ఉంటున్న ప్రజలకు డిపిఒ ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేసే ప్రయత్నం చేశారు. గత 20ఏళ్లకు పైబడి 85 కుటుంబాలు ఊరికి దూరంగా నివాసం ఉంటున్నామని, ఇప్పుడు ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు ఇవ్వడం ఏమిటని పంచాయతీ అధికారులు అక్కడి ప్రజలు ప్రశ్నించారు. కుందేరు కాలువ వెంట ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నివాసం ఉండటం చట్ట వ్యతిరేకమని, దీనిపై జిల్లా అధికారులు నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. గుడిసెలు ఏర్పాటు చేసుకొని 20ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, తమను ఖాళీ చేయించాలని అధికారులు నోటీసులు ఇవ్వడం దారుణమని అన్నారు. గతంలో అనేక పర్యాయాలు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ అధికారులు వచ్చారని, తాము తీసుకోలేదని, ఎట్టి పరిస్థితుల్లో ఇప్పుడు తీసుకునేది లేదని అధికారులకు తెలిపారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంత వాసులకు పంచాయతీ సిబ్బంది మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ ప్రాంత వాసులు ఎవరు నోటీసులు తీసుకునేందుకు నిరాకరించటంతో పంచాయతీ అధికారులు వెనుదిరిగారు. ప్రభుత్వం తమ ఆదుకోవాలని, కష్టపడి అప్పు చేసి నిర్మించుకున్న ఇళ్లను ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వకుండా తమకు న్యాయం చేయాలని కోరారు.



నోటీసులు తీసుకోము అని చెబుతున్న మహిళలు

హెల్మెట్ ధరించాలని.. అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పంగులూరు

ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు అన్నారు. రేణింగవరం గ్రామ ప్రధాన వీధుల్లో పోలీసులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడు కోవచ్చని అన్నారు. ప్రయాణాలు కూడా క్షేమదాయకంగా ఉండాలని అన్నారు. కుటుంబ యజమాని ప్రమాదంలో చనిపోతే కుటుంబం ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. అందువలన హెల్మెట్ ప్రధానమైందని అన్నారు. ప్రతి ప్రయాణికుడు హెల్మెట్ ధరించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా విధిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.



రేణింగవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



గోకులం ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి సుబ్బయ్య

మినీ గోకులం ప్రారంభం

ప్రజాశక్తి - నిజాంపట్నం

నిజాంపట్నం పంచాయతీలోని క్రోసూరివారిపాలెంలో యేమినేడి నాగరాజు ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించుకున్న మినీ గోకులంను జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, పశువుల సంరక్షణలో శాస్త్రీయ పద్ధతులు విస్తరించడం లక్ష్యంగా ప్రభుత్వం మినీ గోకులాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. ఈ మినీ గోకులాల ఏర్పాటు ద్వారా పశువులకు శుభ్రమైన వాతావరణం, విశ్రాంతి వంటి అవసరమైన సౌకర్యాలు లభిస్తాయని అన్నారు. దీని ఫలితంగా పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ నాగలక్ష్మి, పందరబోయిన శ్రీనివాసరావు, ఎపిఒ జైచంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్, మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

పరిశుభ్ర గ్రామంగా నాగరాజుపల్లి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పరిశుభ్రత, పచ్చదనం నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామంగా మండలంలోని నాగరాజుపల్లి ఎంపికైనట్లు ఎంపీడీఒ శ్రీనివాసరావు తెలిపారు. సుస్థిర అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద మండలంలోని 126 మంది గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డులకు ఒకరోజు శిక్షణ శుక్రవారం నిర్వహించారు. చెత్త లేని గ్రామంగా నాగరాజుపల్లి ఎంపిక కావడంలో పంచాయతీ అభివృద్ధి అధికారి డి మురళీకృష్ణ రావు కృషి అభినందనీయమని ప్రశంసించారు. మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రత, పచ్చదనం కలిగిన గ్రామాలుగా తీర్చి దిద్దాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి దాసరి నరేంద్రబాబు, డిప్యూటీ ఎంపీడీఒ రామాంజనేయులు, టిడిపి నాయకులు మిన్నె కంటి రవి పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న మహిళలు

చిరుధాన్యాలతో ఆదాయం

ప్రజాశక్తి - బాపట్ల

ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాలకున్న ప్రాధాన్యతపై మహిళలు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ఆదాయం పొందాలని బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ అన్నారు. ఎన్‌జిఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ ద్వారా మహిళా సాధికారతపై రెండు రోజుల శిక్షణను నిర్వహించారు. చిరుధాన్యాలకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా పోషక విలువ ఆధారిత ఉత్పత్తులతో మార్కెట్ విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా ఇలాంటి శిక్షణ ఎంతో దోహద పడుతుందని తెలిపారు. చిన్న పరిశ్రమలకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్థసారధి, ప్రాసెసింగ్ నిపుణులు విష్ణువర్ధన్, జి రవిబాబు, బి శ్రీనివాసులరెడ్డి, కెవిఎస్ రామిరెడ్డి, ఎస్ విష్ణువర్ధన్, కె లావణ్య పాల్గొన్నారు.

గ్రామాలను సుందరంగా చేయాలి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని కారంచేడు గ్రామాన్ని క్లీన్ పంచాయతీగా మార్చేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సమావేశంలో ఎంపిడిఒ నేతాజీ మాట్లాడుతూ గ్రామాన్ని క్లీన్ పంచాయతీగా చేసేందుకు గ్రామంలోని 16 వార్డులకు 16 మంది పంచాయతీ సెక్రటరీలను, పారిశుద్ధ్య కార్మికులను నియమించామని అన్నారు. గ్రామంలో శుభ్రత, పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పర్యవేక్షణ అధికారులుగా డిప్యూటీ ఎంపిడిఒ రామ్మోహన్, ఆదిపూడి సెక్రటరీ ఎల్‌కె కృష్ణను నియమించినట్లు తెలిపారు.

ఇంకొల్లు : మండలంలోని పావులూరులో పారిశుద్ధ్య శుక్రవారం నిర్వహించారు. సచివాలయం వద్ద జరిగిన సభలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లతో పాటు ఇంటి పరిసరాలు, సైడు కావలు, ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

అద్దంకి : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు క్లీన్ విలేజ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, ఎంపిడిఒ వరధిని హాజరై మాట్లాడారు.

స్మశాన వాటిక అభివృద్ధి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లి మాలల హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో జరుగుతున్నాయని సర్పంచి దమ్ము వెంకటరమణ, శ్రీనివాసరావు తెలిపారు. ఈ హిందూ స్మశాన వాటిక గత 50ఏళ్లుగా చిల్లచెట్ల మధ్యలోనే ఉన్నదని అన్నారు. గ్రామంలో మృతి చెందిన వారిని పూడ్చి పెట్టడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఐదెకరాలకు పైగా విస్తీర్ణం ఉన్న ఈ స్మశాన భూమి చుట్టుపక్కల ఉన్న గ్రానైట్ క్వారీల వారు తమ క్వారీ వ్యర్థాలు పడవేసి ఆక్రమించారని తెలిపారు. దీంతో స్మశాన భూమి విస్తీర్ణం తగ్గిందని తెలిపారు. ఈ స్మశాన భూమి ఆక్రమణపై మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించి జాయింట్ కలెక్టర్ సమక్షంలో స్మశాన భూమిని సర్వే చేసి జెసిబితో ఆక్రమణలు, చిల్లచెట్లను తొలగించడంతో సమస్య పరిష్కారమైందని అన్నారు. మంత్రి ఆదేశాలతో గ్రామంలో పారిశుద్ధ్య పనులతో పాటు జలజీవన్ మిషన్ పనులు, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.


మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

విద్యార్థిని రాజ్యలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి - కారంచేడు

అమెరికాలో 14 రోజుల క్రితం మృతి చెందిన విద్యార్థిని రాజ్యలక్ష్మి (23) మృతదేహం నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు అమెరికా నుంచి కారంచేడుకు శుక్రవారం చేరింది. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తూ అనారోగ్యంతో ఈనెల 7న అమెరికాలో మృతి చెందారు. రాజ్యలక్ష్మి భౌతిక కాయం గ్రామానికి చేరుకోవడంతో స్థానిక మహిళలు, గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. రాజ్యలక్ష్మి భౌతిక కాయం గ్రామానికి రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పంగులూరుకు చెందిన నున్న వెంకట్రావు కుమారుడు శ్రీ భగవతి ట్రేడర్స్ ప్రొప్రైటర్ నున్న ఆనంద్ ఐదు కుర్చీలను శుక్రవారం బహూకరించారు. రూ.6వేల విలువైన నీల్ కమల్ కంపెనీ కుర్చీలను అందజేశారు. కుర్చీలు బహూకరించిన ఆనందుకు పాఠశాల హెచ్‌ఎం వడ్లమూడి వేణుబాబుతో పాటు ఉపాధ్యాయుడు బత్తుల సుబ్బారావు, పిఎస్ హెచ్‌ఎం కట్టా శ్రీనివాసరావు, ఆంజనేయస్వామి ధన్యవాదాలు తెలిపారు.

ఖో ఖో జట్టులో 9 మంది పంగులూరు క్రీడాకారులే..

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 22, 23, 24 తేదీల్లో కాకినాడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో జరిగే అండర్17 బాలుర ఖో ఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టులోని 12 మంది క్రీడాకారుల్లో 9 మంది పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీకి చెందిన క్రీడాకారులే ఉన్నట్లు మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల పిడి మేకల సీతారామరెడ్డి శుక్రవారం తెలిపారు. అండర్17 కోకో బాలుర జట్టు ఎంపిక ఈనెల 18న సింగరాయకొండ మండలం పాకల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిందన్నారు. ఈ తొమ్మిది మందికి గత మూడు రోజులుగా ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. తమ ఎంపికకు సహకరించిన ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ చెక్కా వెంకటేశ్వర్లు, శిరీషకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.


ఖోఖో క్రీడాకారులతో సీతారాంరెడ్డి

ఎంపికైన పంగులూరు క్రీడాకారులు

పంగులూరుకు చెందిన పి నవీన్, పి వెంకటేశ్వర్లు, వి సాయి చరణ్, ఎస్‌కె అజ్రాఫ్ అలీ, బి తిరుమల, ఇ గణేష్, డి హేమంత్, జె ఎల్లప్ప, ఎం అక్షయ కుమార్ ఎంపిక కాగా రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి శివారెడ్డి కోచ్‌గా, పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీకి చెందిన ఎస్‌కె అలీ నవాజ్ మేనేజర్‌గా ఎంపికైనట్లు తెలిపారు.

23 నుండి రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఈనెల 23నుండి 25 వరకు 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు జరుగుతాయని ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ కె ప్రతిమ చెప్పారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అండర్14, 17, 19, విభాగాల్లో బాల, బాలికల టీంల సెలక్షన్లు జరుగుతాయని అన్నారు. ఆర్టిస్టిక్ సింగిల్ 180 సెకండ్లలోపు వేయాలని మ్యూజిక్తో ఆసనాలు వేయాలని చెప్పారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. 20 మంది అఫీషియల్స్, 50 మంది కోచ్ మేనేజర్లు పాల్గొంటారని చెప్పారు. 23న ప్రారంభం రోజు అండర్14, 17 విభాగాల్లో జరుగుతాయని చెప్పారు. పాఠశాల హెచ్‌ఎం చందలూరు గిరిజ మాట్లాడుతూ చందలూరు గ్రామస్తుల సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపాటికే పోటీల నిర్వహణకు సంబంధించి అన్ని కమిటీలు వేశామని చెప్పారు. ఆయా కమిటీల బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. పోటీల్లో పాల్గొనే ఆడపిల్లలకు ఆ మూడు రోజులు ఉండేందుకు గ్రామంలోని కొంతమంది ఇళ్లు ఇస్తున్నారని, మగ పిల్లలకు పాఠశాలలోనే వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వడ్లపల్లి వీరనారాయణ కోరారు. కార్యక్రమంలో అడ్డగడ సుబ్బయ్య, పెంట్యాల రామలింగ స్వామి, ఉపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు, ఇడుపులపాడు, దైవాలరావూరు, పెదంబడిపూడి ఉన్నత పాఠశాలల పిఈటిలు రఘుబాబు, కొండలరావు, అరుణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ కె ప్రతిమ

రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల

రహదారి ప్రమాదాలు పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా బాపట్ల ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆరగనైజేషన్ సభ్యులు పులిపాటి అమ్మయ్య అన్నారు. బాపట్ల, గుంటూరు మార్గంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాలకు గురికావొద్దంటూ హెచ్చరిక బోర్డు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, షేక్ సుభాని, భీమా కోటేశ్వరరావు, ఏసోబు, తన్నీరు గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, పెద్దమళ్ళు శ్రీకాంత్, నరాలశెట్టి సుబ్బారావు, బొట్టు కృష్ణ, యాసం రాజా రమేష్ పాల్గొన్నారు.


ప్రమాద నివారణ సంకేత బోర్డు ఏర్పాటు


ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్న ఎన్జీఒలు

ఎన్జీఒ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్జీఒ అసోసియేషన్ తాలూకా యూనిట్‌కు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎన్నికల అధికారి ఇస్సాకు శుక్రవారం తెలిపారు. 16 పదవులకు డిసెంబర్ 4న నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11న ఇంకొల్లు రోడ్డులోని భవనం వీరారెడ్డి రోటరీ భవన్ నందు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియకు బాపట్ల తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శేషగిరిరావు సహా ఎన్నికల అధికారిగా, బాపట్ల జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యులు సిహెచ్ శేషుబాబు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

అకడమిక్ ఫోరం తనిఖీలు

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని పాఠశాలల విద్య తీరుపై నిరంతరం అకడమిక్ ఫోరం తనిఖీలు నిర్వహిస్తామని ఎంఈఓ1 ఎంవి సత్యనారాయణ తెలిపారు. కుంకలమర్రు జడ్పీ పాఠశాలల్లో బోధన తీరు, విద్యార్థుల అభ్యసన స్థాయి పరిశీలించారు. కార్యక్రమంలో స్వర్ణ, కుంకలమర్రు హెచ్‌ఎం ఎంవి సుబ్బారావు, బి బాలప్రసాద్, ఆదిపూడి, ఎర్రంవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం కె ఆంజనేయులు, పి భాస్కర్, టిఎస్ఎస్ ప్రసాద్, వైసిహెచ్ కోటయ్య, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ తనిఖీ

ప్రజాశక్తి - అద్దంకి

ఏపిఎస్ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి స్థానిక ఆర్టీసీ బస్టాండును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రయాణికుల వసతులు గురించి ఇన్చార్జి డిపో మేనేజర్ మహబూబ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు పథకం విజయవంతమైందని అన్నారు.


రోడ్డు కొలత తీస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

రూ.4.8 కోట్లతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - పంగులూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.4.8 ఒట్లతో రెండు రోడ్లు నిర్మించినట్లు పంచాయతీరాజ్ ఎఇ గడ్డం హనుమంతరావు శుక్రవారం తెలిపారు. 3.7 కిలోమీటర్ల పొడవు, 3.75 మీటర్ల వెడల్పు ఉన్న చందలూరు, గంగవరం రోడ్డు పూర్తిగా చెడిపోయిందని, దీనిని తారు రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుండి రూ.2కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రోడ్డులో ఐదు కల్వర్టులు నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపడతామని అన్నారు. మండలంలోని రేణింగవరం, అలవలపాడు కొత్త రోడ్డు నిర్మాణంకు రూ.2.8 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రోడ్డు 2.2 కిలోమీటర్ల పొడవు, 3.75 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్డులోనూ ఆరు కల్వర్టులు నిర్మించాల్సి ఉందని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.


పనులు పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ మహ్మద్ అఖీబ్‌జావేద్

విజువల్ క్లీన్ విలేజ్‌పై శిక్షణ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని గన్నవరంలో క్లాప్ మిత్ర, షెడ్ మిత్రలకు శిక్షణ, విజువల్ క్లీన్ విలేజ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని క్లాప్ మిత్ర, షెడ్ మిత్రలతో గన్నవరం గ్రామంలో డ్రైనేజీలు, చెత్త కుప్పలు శుభ్రం చేయించారు. అనంతరం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మహ్మద్ అఖీబ్ జావేద్ మాట్లాడుతూ క్లాప్ మిత్రలు, షెడ్ మిత్రలు సమిష్టిగా పని చేసి గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగేష్, శివ ప్రసాద్, మోహన్ బాబు, శరత్, రాణి, బాబురావు, శ్రీను కార్యాలయ సిబ్బంది వాసు, చంద్రహాస్, అంకమ్మరావు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి - పంగులూరు

నిన్న మొన్నటి వరకు డిఎపి కోసం ఎదురుచూసిన రైతులు ఆందోళన చెందవద్దని, మండలానికి డిఎపి ఎరువు వచ్చిందని ఎఓ డి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఎరువుల వ్యాగన్ గురువారం వచ్చిందని తెలిపారు. 500 టన్నుల డిఎపి ఎరువు అవసరమని ఉన్నతాధికారులకు తెలియజేగా ప్రస్తుతం 250 టన్నులు కేటాయించారని చెప్పారు. ఇందులో రామకూరుకు 10టన్నులు, బైటమంజులూరుకు 10 టన్నులు, కొండమూరుకు 20 టన్నులు రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మిగతా 210 టన్నులు మండలంలోని బూదవాడ, చందలూరు, పంగులూరు, కోటపాడు, కొండ మంజులూరు, ముప్పవరం, జాగర్లమూడి వారి పాలెం సొసైటీలకు ఇస్తున్నామని తెలిపారు. నూజిల్లపల్లి సొసైటీకి ఇవ్వడం లేదని తెలిపారు.

నేడు స్వామిత్వ గ్రామసభ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కశ్యాపురంలో ఈనెల 22న శనివారం స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ జరుగుతుందని డిప్యూటీ ఎంపిడిఒ కె సుమంత్ శుక్రవారం తెలిపారు. ఈ సభ కశ్యాపురం గ్రామ కార్యాలయం వద్ద జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలు తప్పక సభకు హాజరు కావాలని కోరారు. గ్రామ సభకు వచ్చే ప్రజలు తమ ఇల్లు, స్థలాల కొలతలు, హద్దులు సరి చూసుకోవాలని కోరారు.

ఒంగోలు అభివృద్ధికి సహకరించండి

సిఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. శుక్రవారం ముఖ్యమంత్రిని అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే దామచర్ల కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువ, నల్ల వాగు అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కొత్తపట్నం బీచ్ రోడ్డుకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన నిధులు త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్పొరేషన్‌కి రావాల్సిన నిధులు త్వరగా మంజూరు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా, ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.



చంద్రబాబుకు విన్నవిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం, మల్లవరప్పాడు చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు, చెరువుల్లో 7 లక్షల చేపపిల్లలను వదలనున్నట్టు చెప్పారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురిశాయని రిజర్వాయర్లు, ట్యాంకుల్లో పూర్తి స్థాయిలో నీరు చేరిందన్నారు. చేప పిల్లల పెంపకం వల్ల మత్స్యకార సొసైటీలకు, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధిని పెరుగుతుందన్నారు. సబ్సిడీతో వలలు, మోటార్ బోట్లు అందజేయడంతో పాటు మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం వేట నిషేధ భతిని 20వేల రూపాయలు అందిస్తోందన్నారు. వేటకు వెళ్లే మత్స్యకారులకు బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. తుఫాను సమయంలో మత్స్యకారులకు భతి, నిత్యవసర సరుకులు పంపిణీతో పాటు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, మత్స్య శాఖ జేడీ శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



చేప పిల్లలను చెరువులోకి వదులుతున్న మంత్రి స్వామి

ధాన్యం సేకరణ

పూర్తి ప్రణాళికతో చేపట్టాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తి ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై జిల్లా, మండలం, సచివాలయాల స్థాయి అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతులు పండించిన ధాన్యం సేకరించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఒక్కొక్కరు 30 ఇళ్లను ఎంపిక చేసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించాలన్నారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందనే విషయాలపై రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కని ప్రణాళిక రూపొందించారన్నారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ కోసం ధాన్యం సేకరణ బందాలు సిద్ధంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ఠ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి అమీర్ బాషా, సంస్థ జిఎం శివపార్వతి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఆర్ డి ఓ లు, మండల తహసిల్దార్లు పాల్గొన్నారు.



స్లాట్ బుకింగ్ ప్రారంభించిన జేసీ గోపాలకృష్ణ

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

జేసీ ఆర్.గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కష్ణ తెలిపారు. వికలాంగులకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ఎల్ఆర్ మంజూరు కోసం శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ ల మంజూరులో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గ్రీవెన్స్ లో పలువురు వికలాంగులు తెలియజేశారని, ఈవిషయమై స్పందించి ప్రత్యేకంగా ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. 59 మంది వారి వివరాలను నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో రవాణా శాఖ సిబ్బంది ఆన్ లైన్ ద్వారా ఎల్ ఎల్ ఆర్, లైసెన్స్ స్లాట్ లను బుక్ చేశారని, ఈ సౌకర్యాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించండి

- డిఆర్ఒ బి.చినఓబులేసు

- జిజిహెచ్‌లో పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఒ చిన ఓబులేసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిజిహెచ్ సూపరింటెండెంట్‌తో కలిసి ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వసతులు, పారిశుధ్య ఏర్పాట్లు, డంపింగ్ యార్డ్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో రోగులకు అందిస్తున్న వసతులు, ఉన్న మురుగు నీటి కాలువల నిర్వహణ, పారిశుధ్య ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, కలెక్టర్ సూచనలతో జిజిహెచ్‌ను సందర్శించి రోగులకు అందిస్తున్న వసతులు, పారిశుధ్య ఏర్పాట్లను, డంపింగ్ యార్డ్ నిర్వహణ, పరిశీలించామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిజిహెచ్‌లో ఉన్న ఏర్పాట్లపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. డిఆర్ఒ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, జిజిహెచ్ వైద్యులు ఉన్నారు.



పేషెంట్ బంధువులతో మాట్లాడుతున్న డిఆర్ఒ

స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం

అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి "ధార్తీ మాతా బచావో అభియాన్" (భూమి మాత రక్షణ కార్యక్రమం-5050) కార్యక్రమంలో "ధార్తీ మాతా బచావో నిగ్రాణి సమితి"ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధికారులతో సమావేశమై ధార్తీ మాతా బచావో అభియాన్" (భూమి మాత రక్షణ కార్యక్రమం-5050) కార్యక్రమం విధివిధానాలపై సమగ్రంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధార్తీ మాతా బచావో అభియాన్" కార్యక్రమాన్ని జిల్లా లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన విధంగా గ్రామ, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో ధార్తీ మాతా బచావో నిగ్రాణి సమితిలను ఏర్పాటు చేయాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు వారి పొలాల నేల పరిస్థితులను మెరుగుపరచడానికి, అవసరం మేరకు ఎరువులను ఉపయోగించమని ప్రోత్సహించడం, రైతులకు పంపిణీ చేయబడిన నేల ఆరోగ్య కార్డులో సూక్ష్మ పోషకాల లోపాన్ని పరిష్కరించడంలో సహాయపడేలా ఈ కమిటీలు పనిచేయాల్సి ఉంటుందన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం ఎక్కువై , వాటి అవశేషాలు ఆహారం ద్వారా శరీరం లోకి చేరుతున్నాయని, దీంతో కేన్సర్ వంటి పలు రకాల వ్యాధులకు గురవుతున్నామన్నారు. ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ సిఈఒ బి.చిరంజీవి, ప్రకతి వ్యవసాయ అధికారి సుభాషిణి, మార్క్‌ఫెడ్ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

23న ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 23న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో రిమ్స్ వైద్యశాలలో శ్రీ సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 9.30 గంటలకు ఒంగోలు హౌసింగ్ కార్యాలయం వద్ద గనుల శాఖ కొత్త కార్యాలయ భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలు ఆటో నగర్ లో ఏ.పి. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ సిమెంట్ రోడ్లు, కాలువలు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతారు. 12.30 గంటలకు ఒంగోలు అంజయ్య రోడ్డులో ఎంకెఆర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

బిపిఎస్ స్కీమ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్ పథకాల గురించి చర్చించేందుకు ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ నగరంలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్.టి.పి) లు మరియు పట్టణ ప్రణాళిక సిబ్బందితో నగరపాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్ నందు సమావేశం నిర్వహించారు. కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కోసం తీసుకువచ్చిన బి.పి.ఎస్ మరియు ఎల్.ఆర్.ఎస్ స్కీం లకు స్కీముల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డీవియేషన్ భవనం మరియు అనధికారముగా నిర్మించిన భవనములు అన్ని తప్పనిసరిగా క్రమబద్ధీకరించుకోవాలి అని తెలిపారు. అందువలన బి.పి.ఎస్ లోనికి వచ్చిన ప్రతి భవనం యొక్క మార్ట్ గేజ్ ను రిలీజ్ చేయబడునని తెలిపారు. మరియు సదరు భవనాలకు ప్రాపర్టీ టాక్స్ తగ్గించబడునని పేర్కొన్నారు. కావున సదరు బి.పి.ఎస్ చేయించుకోని సదరు భవనములకు వాటర్ సప్లై కనెక్షన్స్ తొలగించి, ఆయా భావన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. బి.పి.ఎస్ స్కీం ద్వారా బిల్డింగ్స్ కి 10 శాతం డీవియేషన్ లోపల వాటికి 10 శాతం అధికంగా ప్రాపర్టీ టాక్స్ వేయడం జరుగుతోంది అని తెలిపారు. అలానే 10 శాతం డీవియేషన్ పైన ఉన్న బిల్డింగ్స్ కి 50 శాతం అధికముగా ప్రాపర్టీ టాక్స్ వేయడం జరుగుతోందని తెలిపారు. ఎల్.టి.పి లు అందరూ కూడా వారు ఇప్పటికీ వరకు ఇచ్చినా ప్లాన్స్ యొక్క యాజమానులకు ఈ స్కీమ్ గురించి తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. బి.పి.ఎస్ స్కీం కి చివరి తేదీ 2026 మార్చి 11 అన్నారు. నగరపాలక సంస్థ కి ఈ బి.పి.ఎస్ స్కీం ద్వారా సుమారు 70 కోట్లు రూపాయలు ఆదాయం వస్తోంది అని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. సమావేశం లో అసిస్టెంట్ కమిషనర్ రామ్‌భూపాల్ రెడ్డి, ఎసిపి సుధాకర్ రావు, టిపిఒ బాబు రావు, టిపిఎస్ రసూల్, రెవిన్యూ ఆఫీసర్ ఎల్.విజయభాస్కర్, అర్.ఐ లు, ఎల్.టి.పి లు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

భద్రంగా ఈవిఎం యంత్రాలు..: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈవీఎం గోదాములను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల అనుసరించి ఈవీఎం గోదాముల భద్రతను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరుపై ఆరా తీశారు. పోలీసుల భద్రతను పరిశీలించారు. ఎలాంటి సమస్యలు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఒ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు ఉన్నారు.